


# మనుషులు చేసిన డబ్బు

ఎ.వి. శేషారత్నం

రైలు కదిలే సూచనగా ప్లాటుఫారమ్ మీద వాళ్ళను హెచ్చరిస్తున్నట్లు కూత వేసింది.

"నమస్కారం, మస్టారూ!"

అస్పష్టమైన భయంతో రైల్లో ఓ మూలగా ఒదిగొదిగి కూర్చున్న సీట్లోంచి అంతెత్తున ఎగిరి పడ్డాడు. సూరి మస్టారు ఒళ్ళోని సూట్‌కేసును మరింత భద్రంగా గుండెలకు హత్తుకుని దళసరి కళ్ళద్దాలోంచి తనని పలకరించిన శాల్తీని పరికిం చా రాయన.

ఖరీదైన నల్లని ఫారిన్ పాంటుమీద పాము కుబుసం లాంటి మెత్తని తెల్లటి షర్ట్ టక్ చేసి, కూలింగ్ గ్లాసెస్‌తో నీట్‌గా కడిగిన ముత్యంలా ఉన్నా డా యువకుడు. మనిషిలో ఆధునికత ఉట్టి పడుతున్నా పాత కాలం విద్యార్థిలాగే చేతులు రెండూ జోడించి వినయంగా నమస్కారం చేశాడతను.

ట్టు మీరు నిద్ర పోతారా?"

నూరి మాస్టారులో పుత్రవాత్సల్యం పెల్లుబికింది."వద్దులే, గోపాలం! వచ్చేది ఏలూరు కదా! విజయవాడ దగ్గర పడినట్లే. నిద్ర పట్టేస్తే కష్టం. అన్నట్టు మమత పెళ్ళికి నువ్వు తప్పకుండా రావాలి సుమా!"అంతలోనే భారంగా నిట్టూర్చారాయన."నా కొడుకు నీ లా ఉంటే ఎంత బాగుండేది? ఒట్టి జులాయి తిరుగుళ్ళతో కొంప గుల్ల చేశాడు. అందుకే రిటైరయినా నాకు పాట్లు తప్పలేదు. అంతా కర్మఫలం।"

ఏలూరు వచ్చినట్టుంది. రైలాగింది. మాస్టారికి దాహంతో నాలుక పిడుచ కట్టుకు పోతోంది.

"బాబూ! నువ్వేమీ అనుకోకపోతే ఈ పైసాతో మంచినీళ్ళు పట్టి తెస్తావా? చీకట్లో ప్లాటుఫారమ్ మీదకి దిగి, ఎక్కలేను. నాకు ఒక కన్ను సరిగా కనబడదు చీకటి పడితే."

"అయ్యో... ఎంత మాట? ఇటివ్వండి." పైసా తీసుకుని దిగాడు గోపాలం. పంపు చాలా దూరంలో ఉంది. పెద్ద స్టేషన్ కనుక ట్రెయిను కా సేపు ఆగుతుంది ఫరవాలేదు.

"లగేజి కాస్త చూస్తూండండి, మాస్టారూ!" తన సూట్‌కేసు చూపించాడు గోపాలం.

గోపాలం కనుమరువగానే నూరి మాస్టారు క్షణం ఆలస్యం చెయ్యలేదు. తన సూట్‌కేసును అతని సూట్‌కేసు స్థానంలో పెట్టి, అతని సూట్‌కేసు తీసుకుని, బల్ల కింది చింకి సంచీని భుజానికి తగిలించుకుని కంపార్టుమెంటుకు మరో వైపు నుంచి దిగిపోయి చీకట్లో కలిసిపోయారు.

మంచినీళ్ళతో తిరిగొచ్చిన గోపాలం ట్రెయిను కదిలిన పావు గంట తరవాతకూడా నూరి మాస్టారి జాడ లేకపోయినా ఏమీ కంగారు పడలేదు. పైగా మాస్టారి సూట్‌కేసును తన సూట్‌కేసు ఉండాల్సిన స్థానంలో చూసి చిద్విలానంగా నవ్వుకున్నాడు. తాపీగా బెర్తుమీద వాలాడు. ఎందుకో సూట్‌కేసు తెరవాలనిపించలేదు అతనికి. ట్రెయిను ఏదో బ్రిడ్జి మీంచి పోతున్నట్టుంది- దడ దడ శబ్దం.

ఒక్క క్షణం భారంగా ఊపిరి పీల్చి కళ్ళు మూసుకున్నాడు. 'నేను చెయ్యాల్సిన పనిని నాకంటే ముందే మీరే చేశారు. నన్ను క్షమించండి, మాస్టారూ! మీరు తీసుకెళ్ళినవి తెల్లకాగితం కట్టలు. మిమ్మల్ని మోసం చెయ్యక తప్పలేదు. కేవలం మీరు తెస్తున్న పది వేల కోసమే మిమ్మల్ని ఇంతదాకా వెంటాడాను. కష్టపడి మీ వివరాలు సేకరించాను. నేను పీలుస్తున్న గాలి తప్ప నా ఒంటిమీదున్న బట్టలుకూడా నావి కావు. నిరుద్యోగ వైకుంఠపాళిలో పదేళ్ళుగా పాముల నోట్లో పడుతూ, విసిగి వేసారిన నా మొహానికా బాంకు ఆఫీసరు ఉద్యోగంకూడానా! గుండెల మీద కుంపట్లలా పెళ్ళి కెదిగిన చెల్లెళ్ళని, మీ కొడుకులాగే జులాయి తిరుగుళ్ళు తిరిగే తమ్ముళ్ళని నా ప్రాణాని కొదిలి మా నాన్న చచ్చిపోయాడు. మీ కూతురి పెళ్ళి విలువ మా కుటుంబంలో ఆరు ప్రాణాలు మీ పది వేలలో గంపెడు సంసారం కొన్ని నెలలపాటు పస్తులు లేకుండా బతుకుతుంది. ఆ తరవాత మళ్ళీ మీ లాంటి మరో మాస్టారిని వెతుక్కోవడమే. ఈ చక్రం ఇంతే."

అతనికి క్రమంగా నిద్ర పట్టింది.నిద్రలోకూడా గొణుగుతూనే ఉన్నాడు- 'నేను చేసింది పాపం కాదు.'

చిమ్మ చీకట్లో స్టేషను బయటికొచ్చిన నూరి మాస్టారు రైలు కదిలిపోయాక తెలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు.

"నన్ను క్షమించవయ్యా, గోపాలం! చివరికి స్వార్థం కోసం శిష్యుడిని మోసం చెయ్యవలసిన్న దౌర్భాగ్యపు బతుకు నాది. కేవలం నేను తీసుకెళ్ళే పది వేలకి నా కూతుర్ని కోడలుగా స్వీకరించడా చండప్రచండుడు. నెలలోగా తపస్సు చేసినా మరో పది వేలు సంపాదించలేను. నా కూతురి పెళ్ళి ఆగిపోతే గుండె జబ్బున్న నా భార్య బతికి బట్ట కట్టదు. నీ చెల్లి పెళ్ళి ఆగిపోదు. అండగా ఉద్యోగాలు చేస్తున్న అన్నగార్లున్నారు. నీకు తిరుగు ప్రయాణానికి జేబులో డబ్బు లుండాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. ఎందుకో తెలుసా? కట్నం పది వేలూ రైల్లో దొంగల బారినుంచి రక్షించుకునేందుకు నా కూతురు ఉపాయంగా ఈ మాసిన సంచీలో పెట్టింది. భుజానికి తగిలించుకున్న సంచీని భద్రంగా, ఆప్యాయంగా గుండెలకు హత్తుకున్నారు నూరిగారు.

ఒక సూట్‌కేసు అమాయికంగా ఆయన ఒళ్ళో ఒదిగింది. మరో సూట్‌కేసు రైల్లో గోపాలం తల కింద నిశ్చింతగా నిద్ర పోతోంది.

ఏది పాపమో, ఎవరిది పాపమో తేల్చుకోలేని రైలు మాత్రం తన కేమీ పట్టనట్టు నిర్వికారంగా ఆ చీకట్లో సాగిపోతూనే ఉంది. ధనవంతులకి వరంగాను, మధ్యతరగతి శాపంగా మారిన మనిషి చేసిన డబ్బు ఇద్దరు మనుషులను కీలుబొమ్మలను చేసి మానవత్వపు విలువలను మంట గలిపిన ఆనందంతో చిద్విలానంగా నవ్వుకుంటూంటే కాలమానం మరో గంటను మింగేసింది సునాయాసంగా.

అది ఏప్రిల్ ఫస్టు తారీఖు! ●

# వార ఫలాలు

**3-7-85 నుండి**
**9-7-85 వరకు**

## మేషం

ఈ వారం అంతా మీకు అనుకూలకాలంగా ఉంటుంది. అదృష్టప్రదమని కూడా భావించండి. మీరు ఇష్టానుసారంగా వ్యయం గావించే అవకాశాలు- అందులకై శ్రమలేకుండా ఆర్థిక సంపత్తి లభిస్తుంది. అయినా, మీరు మీ సంపాదన విషయంలో అభివృద్ధి పొందే మార్గాలు అన్వేషించాలి.

## వృషభం

మీలో దాగిఉన్న సాహసం ప్రదర్శించే కాలం వచ్చింది. ఉత్సాహవంతులై ఉంటారు. ఇతరులకు ఆశ్చర్యకరమయ్యేలాగు మీరు కార్యాలలో చొరవచేసికొన సున్నారు. వచ్చే మూడు వారాలలోగా మీ రేదైనా బహుమతి పొందుటో, లేదా స్వయంగా సాధించిన జయం వలన ఆనందపడుటో సంభవం.

## మిథునం

శుక్రవారం దినాన మీరు గావించ దలచిన వానిలో ప్రధాన విషయాలపై మనస్సును కేంద్రీకరింపచేసి వ్యవహరించండి. మిత్రులతోగాని, సంఘపు వారితోగాని మీరు గావించిన వాగ్దానాలను ఆదివారంలోగా పూర్తిచేయండి. దూరదృష్టి కలిగి చిరకాలం లాభదాయకంగా ఉండే విషయాలపై మనస్సు కేంద్రీకరించండి.

## కర్కాటకం

ఈ వారారంభ కాలం నుండి ఇంకా రెండు వారాల వరకు మీ బాట సాఫీగా ఉండదు. కొన్ని అనూహ్యమగు అవరోధాలను పొందనున్నారు. మీకు లభించే స్వల్ప విరామం కూడా లభించదు. బహుముఖంగా శ్రమించవలసి ఉంటుంది. మీ బంధువులు రావటం వలన కూడా కొంత భారం కలుగుతుంది.

## సింహం

మీ బాల్య స్నేహితుడు ఆకస్మికంగా వస్తాడు. అతనిని ఆదరించి తగు వసతుల నేర్పరచవలసి వస్తుంది. ఈ వారంలో మీకు లభించే సలహాలను జాగ్రత్తగా పరిశీలించి వానిని అనుకూలంగా తిప్పుకొని అనుభవించుట మీ నేర్పుకు పరీక్ష అవుతుంది. కొద్ది ప్రయత్నంతో ఆర్థిక చిక్కులు కూడా తప్పుతాయి.

## కన్య

ఇతరులను సాయం చేయమని కోరటం బాధాకరంగా ఉంటుంది. అందునా ధన సహాయం అప్పుగా కూడా అడుగుట మీ ఆత్మ గౌరవానికి తగదని బాధపడనున్నారు. అయినా, అడుగక తప్పదు. మీరు కోరగానే ధనం ఎంతైనా లభిస్తుంది. ఇందులకై ప్రయాస చెంద నక్కరలేదు. ఎక్కువ ఋణం తగదు.

## తుల

మీ కుటుంబంలో వారి ఆరోగ్య విషయమై మీరు కొంత తాపత్రయం పొందక తప్పదు. నిరాశ చెంద నవసరం లేదు. వారి ఆరోగ్యం రెండు వారాల కాలంలో మామూలు స్థితికి రాగా మీరు సంతసించనున్నారు. అయినా, వారికి మీ సాయం ఇంకా కావలసి ఉంటుంది. అందులకు సంసిద్ధులై ఉండండి.

## వృశ్చికం

చాలా నిరుత్సాహం పొంది ఉండే కాలం. మీకు తృప్తి కలుగదు. పోగా మీకు విశ్వాసం కలిగించగల వాతావరణం కూడా దూరమవుతుంది. ఇతరులు మిమ్ముల సందేహించుట లాటి అనుభవాలు ఇంకా బాధాకరంగా పరిణమించ నున్నవి. వివాహితులైన వారికి భార్యతో భిన్నాభిప్రాయాలవలన వియోగం సూచకం.

## ధనుస్సు

మీరు సర్వతోముఖంగా ఆనందం అనుభవించే కాలం వచ్చింది. ఈ శుభ కాలం ఇంకా కొన్ని మాసాలవరకు అనుభవిస్తారు. మీ అభిమాన రంగంలో ప్రాధాన్యత లభిస్తుంది. ఈ కాలంలో భిన్న తత్వాలు గల వారిని కలుస్తారు. కొందరితో సన్నిహిత సంబంధాలు కూడా ఏర్పడనున్నవి.

## మకరం

ఈ వారంలో మీరు కొంత తృప్తినొంది ఆనందిస్తారు. ఇందులకు ప్రధానంగా మీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించిన ఆనందం కావచ్చు, లేదా కుటుంబ విషయంలో మీరు గావించిన సాయంవలన మీ బంధువులు అభివృద్ధి నొందుటయైనా కావచ్చు. ఇవి రెండూ శుభ మార్గాలు గాన తృప్తి జనిస్తుంది.

## కుంభం

ఈ వారంలో మీ స్వతంత్రతకు భంగం కలుగుతుంది. అందుకు హేతువు మీరు ఒక నిర్ణీతమార్గం అనుసరించజాలక చిక్కు నొందుట. మీ కుటుంబం వారు గాని, మీ ఇరుగు పొరుగు వారిలో మీ శ్రేయోభిలాషులు, అభిమానులుగాని మీరు గావించవలసిన కార్యాలు నిర్వహించనున్నారు.

## మీనం

బుధవారం సాయంకాలం మీరు ఇతరులతో జరుపనున్న సమావేశాల్లు, సంప్రదింపులు సుముఖంగా పరిణమించి లాభదాయకం కానున్నవి. ఈ వారం దినాలలో శనివారం ఉదయం మీకు చాలా అనుకూలప్రదమైన ఉత్తమ కాలం. ధనవంతులు మిమ్ముల విశ్వసించి బాధ్యతల నప్పగిస్తారు.

-దివాకరుని
వెంకట సుబ్బారావు